బీఆర్ఎస్ పటిష్టతకు కృషి చేయాలి

తెలంగాణ తొలి సీఎం, బీఆర్ఎస్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కలిసిన కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు గున్నాల రంగారెడ్డి. – మెహిదీపట్నం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గం నాయకులు సత్యం,రంగారెడ్డి , రాములు. – మెహిదీపట్నం

సంస్థ అభివృద్ధికి కృషి చేయాలి..

ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయాలని బర్కత్‌పుర డిపో మేనేజర్ ఎం.వేణుగోపాల్ అన్నారు. 2024 ఉగాది నుంచి 2025 ఉగాది వరకు నిర్వహిస్తున్న లక్షే – లక్ష్యం కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్, మే నెలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 12 మంది డ్రైవర్లు, కండక్టర్లకు శనివారం డిపోలో అవార్డులు అందజేశారు.

– కాచిగూడ, జూన్ 29

మెరుగైన వైద్య సేవలందించాలి

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, జూన్ 29 : పేదలకు మెరుగైన వైద్య సేవలందించడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శనివారం భోలక్‌పూర్ గంగపుత్ర సంఘం భవనంలో రెయిన్‌బో హోమ్స్ ఇండియా, ఎస్ఆర్‌డీ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..

ఎఫ్‌డీపీ సంస్థ ముషీరాబాద్ నియోజకవర్గంలో యేటా వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌డీ సంస్థ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహా, వై.శ్రీనివాసరావు, ఎస్ఆర్‌డీ సంస్థ కో– ఆర్డినేటర్లు శివరాణి, ఇందిర, భారతి, హాజీ బాషా, చాంద్, షకీల్, శ్రీను, సాయిశంకర్ గౌడ్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ఆత్మీయ సన్మానం..

కృష్ణమూర్తిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, జూన్ 29 : చిక్కడపల్లిలోని వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో అర్చకుడు కే కృష్ణమూర్తి పదవీ విరమణ చేశారు. శనివారం ఈఓ దేవనాథం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ విచ్చేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తిని సన్మానించారు. తోటి అర్చకులు వెంకటాద్రి, సిబ్బంది ఎస్‌బీవీఎన్ ఆచారి, శివ, పావని, ఆలయ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కే కృష్ణమా చారి, గ్రేటర్ అధ్యక్షుడు జగపతి, మాజీ ధర్మకర్తలు ముచ్చకుర్తి ప్రభాకర్, జానకి సుధాకర్, మురికి గణేశ్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి

ముషీరాబాద్, జూన్ 29: అడిక్‌మెట్ డివిజన్ విద్యానగర్‌లో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయనున్నట్లు బీఆర్ఎస్ యూత్ విభాగం నాయకుడు ముఠా జయసింహా తెలిపారు. శనివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి విద్యానగర్, బ్రహ్మంగారి వీధిలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యలను స్థానికులు వివరించగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కె.సురేందర్, అనురాధ, పెండ్యాల పవన్, జగదీశ్, అస్లాం, పవన్‌రెడ్డి, కవిత పాల్గొన్నారు.

విద్యానగర్‌లో పర్యటిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహా

సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు పత్రం అందజేత

అంబర్‌పేట డివిజన్‌కు చెందిన పి.అలోక్ నిమ్స్‌లో శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆయనకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.లక్ష విలువగల మంజూరు పత్రాన్ని శనివారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అందజేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

– గోల్నాక, జూన్ 29

ఆదర్శవంతమైన డివిజన్‌గా గోల్నాక..

డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్

కాచిగూడ,జూన్ 29 : గోల్నాక డివిజన్‌ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం నింబోలిఅడ్డా ఎస్సీ హాస్టల్‌లైన్‌లో పాదయాత్ర చేసి డ్రైనేజీ సమస్యను తెలుసుకున్నారు. స్థానికుల సహకారంతో డివిజన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జలమండలి అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

భారతదేశం ఆర్థికంగా పటిష్టంగా ఉంది : సుధాకర్‌రెడ్డి

సదస్సులో పాల్గొన్న డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, కబ్రా, వందనసాంబ

కాచిగూడ,జూన్ 29 : భారతదేశం ఆర్థికంగా పటిష్టంగా ఉందని ఐసీఎస్ఎస్ఆర్, ఎస్ఆర్ఈసీ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధాకర్‌రెడ్డి అన్నారు. మార్వాడి శిక్ష సమితి, రామ్‌నాథ్ గుల్జారీలాల్ కేడియా కాలేజ్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఓయూ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం సహకారంతో శనివారం కేడియా కళాశాలలో భవిష్యత్ వ్యాపార ధోరణులు – అత్యాధునిక ఆవిష్కరణలపై రెండు రోజుల పాటు జాతీయ సెమినార్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సుధాకర్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఓయూసీసీ, బీఎం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.శ్రీరాములు, శ్రీవాస్తవ, ఎమ్. ఎల్ సాయికుమార్, ప్రొఫెసర్ శ్రీనివాస్‌కుమార్, మినల్, సెక్రటరీ సీఏ ఎస్.బి.కబ్రా, రిసెర్చ్ ప్రొఫెసర్ వందనసాంబ, డాక్టర్ శ్రీనివాస్‌కుమార్, సుధాకర్, ప్రదీప్, కమ్లేశ్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సాయిచంద్‌కు ఘన నివాళి..



తెలంగాణ ప్రజా గాయకుడు సాయిచంద్ తొలి వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నగరంలో నిర్వహించారు. కార్యక్రమానికి గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య, బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్, తదితరులు హాజరై సాయిచంద్ చిత్రపటానికి నివాళులర్పించారు.

– గోల్నాక

ఆటో డ్రైవర్లకు అవగాహన

హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ట్రాఫిక్ కన్వీనర్ విశ్వ ప్రసాద్ ఆదేశాల మేరకు అబిడ్స్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. యూనిఫాం ధరించని ఆటో డ్రైవర్లు, ఎక్స్ట్రా విద్యార్థులను ఎక్కించుకున్న వారికి, సంబంధిత డాక్యుమెంట్లు లేని వాహనదారులకు జరిమానా విధించారు. ట్రాఫిక్ అదనపు డీసీపీ షాకీర్ హుస్సేన్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ ఆటో డ్రైవర్‌లకు అవగాహన కల్పించారు. – అబిడ్స్

ఆకట్టుకున్న మన్యం వీరుడి నృత్యరూపకం

పద్మశ్రీ డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ దర్శకత్వం వహించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు నృత్య రూపకం ఆకట్టుకున్నది. డ్యాన్స్ థియేటర్ ప్రొడక్షన్ నిర్మాణంలో భారత సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, శంకరానంద కళాక్షేత్రం ఆధ్వర్యంలో రవీంద్రభారతి లోని మెయిన్ హాల్‌లో ప్రదర్శించారు. ఈ కథనం పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు తప్పక చూడాలని అతిథులు డా.మామిడి హరికృష్ణ, రమా భరద్వాజ కోరారు. – రవీంద్రభారతి

గుల్బర్గాకు చెందిన బాలిక హోంకు

కాచిగూడ, జూన్ 29 : కాచిగూడ రైల్వేస్టేషన్‌లో తిరుగుతున్న బాలికను రైల్వే పోలీసులు హోంకు తరలించారు. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన ప్రకారం.. గుల్బర్గాకు చెందిన రవిజాదవ్ కుమార్తె సురేఖగౌరి ఇంట్లో చెప్పకుండా శనివారం కాచిగూడ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం – 1లో తిరుగుతుండగా విధులు నిర్వహిస్తున్న చైల్డ్‌లైన్ సిబ్బంది రైల్వే పోలీసులకు అప్పగించారు. పోలీసులు సురేఖగౌరిని కుటుంబ సభ్యుల వివరాలు అడుగగా నిరాకరించడంతో హోంకు తరలించారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ, జూన్ 29 : ఎంఎంటీఎస్ రైలు ఢీకొని కార్పెంటర్ మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్ కానిస్టేబుల్ మక్సూద్ తెలిపిన వివరాల ప్రకారం.. షాలిబండ, సుల్తాన్‌షాహి ప్రాంతానికి చెందిన కేశవులు కుమారుడు వై.మోహన్ (44) కార్పెంటర్. యాకుత్‌పుర – ఉప్పుగూడ రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా ఎంఎంటీఎస్ రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

సంక్షేమ పథకాలను అర్హులకు అందించాలి

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించాలని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అన్నారు. శనివారం నియోజకవర్గంలోని 67మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే, ఎంఐఎం నాయకులు జాఫర్‌ఖాన్, సర్ఫరాజ్ సిద్ధిఖీతో కలిసి అందజేశారు. – మెహిదీపట్నం

గోల్కొండలో రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజలకు అంతర్గత రోడ్లను నిర్మించి ఇవ్వడానికి కృషి చేస్తున్నామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. శనివారం గోల్కొండ డివిజన్‌లోని జిన్సిబజార్‌లో నిర్మించనున్న వీడీసీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే, డిప్యూటీ ఈఈ రామకృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోడ్ల పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

– మెహిదీపట్నం

'ఉత్తమ సేవలందించిన వారికి గుర్తింపు'

విధి నిర్వాహణలో ఉత్తమ సేవలందించిన వారికి గుర్తింపు ఉంటుందని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కె.రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం పదవీ విరమణ పొందిన నర్సింగ్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, కృష్ణారెడ్డి దంపతులను ఆమె ఆర్ఎంవో డాక్టర్ సీహెచ్ ప్రభాకర్, ప్రొఫెసర్ డాక్టర్ సునీత, ఏపో సూర్య ప్రకాష్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, అడ్మిన్ నిస్ట్రేటివ్ స్టాఫ్ వేణుగోపాల్, కిరణ్ సన్మానించి వీడ్కోలు పలికారు.

– సుల్తాన్‌బజార్, జూన్ 29

ప్రగతి రథచక్ర పురస్కారాలు ప్రదానం

ఉత్తమ సేవలందిస్తున్న ముషీరాబాద్ ఆర్టీసీ డిపోలోని ఉద్యోగులకు శనివారం ప్రగతి రథచక్ర అవార్డులు ప్రదానం చేశారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్ సిబ్బందికి డిపో మేనేజర్ టి.కిషన్‌రావు ప్రశంసా పత్రాలు, నగదు పురస్కారాలు అందజేసి, సన్మానించారు. అత్యధిక ఈపేకే సాధించిన డ్రైవర్, కండక్టర్ల జోడికి, వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి నగదు పారితోషికం, బహుమతులు అందచేసి అభినందించారు. అదేవిధంగా ఉద్యోగ విరమణ చేసిన పలువురు ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంలు కల్యాణి, చందర్ పాల్గొన్నారు.

– ముషీరాబాద్, జూన్ 29

పరామర్శ

జాతీయ ఓబీసీ సెంట్రల్ కమిటీ చైర్‌పర్సన్ ఎం.భాగ్యలక్ష్మి భర్త రాజారామ్ ఇటీవల అకాల మరణం చెందాడు. శనివారం మధ్యప్రదేశ్ బీజేపీ పార్లమెంట్ సభ్యుడు గణేశ్ సింగ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఓబీసీ సెంట్రల్ కమిటీ సభ్యులు దానకర్ణాచారి,అచ్చయ్య, రవికుమార్, శ్రీను, సువర్ణ, రేణుక, లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

– కాచిగూడ, జూన్ 29

బోనాలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- పారిశుధ్య సమస్య తలెత్తకుండా చర్యలు
- అంబర్‌పేటలో జడ్సీ రవికిరణ్

అంబర్‌పేట, జూన్ 29 : బోనాల పండుగను పురస్కరించుకొని అంబర్‌పేట మహంకాళి టెంపుల్ వద్ద గతం కంటే బాగా ఏర్పాట్లు చేయాలని సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్ అంబర్‌పేట సర్కిల్ అధికారులను ఆదేశించారు. అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీదివాకర్, మెడికల్ ఆఫీసర్ డా.హేమలతతో కలిసి జడ్సీ మహంకాళి అమ్మవారి టెంపుల్ దగ్గర ఏర్పాట్ల విషయమై అధికారులతో చర్చించారు. రోడ్డుపై పడి ఉన్న రాళ్లు, మట్టికుప్పలను తొలగించాలని చెప్పారు. గుడి వద్ద పారిశుధ్య సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

అభినయ దర్పణ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించిన నాట్యరీతులు ఆకట్టుకున్నాయి. నృత్య కళాకారిణి వోలేటి రంగమణి, రేఖ శిష్య బృందం కూచిపూడి నాట్య నీరాజనం ప్రదర్శించారు. గాయకుడు సీహెచ్ త్రినాథరావు ముఖ్య అతిథిగా విచ్చేసి నృత్యకారులకు పురస్కారాలు అందజేశారు. పరిశ్రమల శాఖ అధికారి చక్రపాణి, రచయిత్రి సుధా రామరాజు పాల్గొన్నారు. – ముషీరాబాద్

ఆకట్టుకున్న సంగీత నృత్యోత్సవం

నటరాజ నృత్య నికేతన్, శ్రీలలిత కళా నృత్య నికేతన్ ఆధ్వర్యంలో శనివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శంభో శివశంభో పేరిట నిర్వహించిన భారతీయ సంగీత నృత్యోత్సవం – 12 ఆకట్టుకున్నది. కార్యక్రమానికి సంగీత నాటక అకాడమీ సభ్యురాలు ఎస్.పి. భారతి, ఘంటశాల పవన్‌కుమార్, నాట్యరత్న రమణి సిద్ధి, ఎస్వీకే మేనేజింగ్ సెక్రటరీ కె.సుజాత, చినుకు కల్చరల్ సొసైటీ ఫౌండర్ పీఎన్.మూర్తి, జర్నలిస్టు సుమన్ హాజరయ్యారు. – చిక్కడపల్లి

నేడు టీ హబ్‌లో సోషియో వుడ్ సమ్మిట్

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎండ్‌నో ఫౌండేషన్ ప్రతినిధులు

రవీంద్రభారతి, జూన్ 29 : సోషియో వుడ్ 2024 సమ్మిట్ ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఎండ్‌నో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ రాచమల్లు తెలిపారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో డాక్టర్ విజయ్ భాస్కర్‌తో కలిసి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమం నేడు టీ హబ్, మార్వెల్, 5వ అంతస్తులో ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ,ఐటీ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హాజరుకానున్నట్లు తెలిపారు

విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వాలి..

టీఎస్‌పీడీసీఎల్ బేగంబజార్ డీఈని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్ కలిసి బోనాల సందర్భంగా ఆలయాల వద్ద విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని కోరారు. బేగంబజార్ మచ్చిమార్కెట్ వద్ద ఉన్న కరెంట్ స్తంభాన్ని తొలగించాలని కోరినట్లు తెలిపారు. నరేందర్‌చారి పాల్గొన్నారు. – అబిడ్స్

ముళ్లపూడి రచనలు.. ఆవిష్కరణ

అక్షజ పబ్లికేషన్స్, హాస్యానందం ఆధ్వర్యంలో ముళ్లపూడి వెంకటరమణ జయంతి సందర్భంగా అబిడ్స్ చాపెల్ రోడ్డులోని స్టాన్లీ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో శనివారం సాయం త్రం పుస్తకాల ఆవిష్కరణ సభ జరిగింది. అత్యద్భుత హాస్య రమణీయం 25 కథల సంపుటి వ్యంగ్య కథా సంకలనం, ముళ్లపూడి వెంకటరమణ రచించిన రాజకీయ బేతాళ పంచ వింశతిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. నటుడు, రచయిత తనికెళ్ల భరణి, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ, సినీ దర్శకుడు శివనాగేశ్వరరావు, హాస్యనటుడు జెన్నీ, సాహితీవేత్తలు ఓలేటి పార్వతీశం, పొత్తూరి విజయలక్ష్మి, వింజమూరి అప్పారావు, డాక్టర్ వెంకట్ పాల్గొన్నారు. – తెలుగు యూనివర్సిటీ

శ్రద్ధాంజలి

మాజీ ఏపీసీసీ అధ్యక్షుడు డి. శ్రీనివాస్ చిత్ర పటానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో టీ పీసీసీ ఉపాధ్యక్షుడు టి.కుమార్ రావు, స్పోర్ట్స్ కోశాధికారి శ్రీనివాసరావు, టీ పీసీసీ కార్యదర్శి మణిలాల్ షా, కె.సునీత పాల్గొన్నారు. – అబిడ్స్

గంజాయి విక్రయ కేంద్రాలపై దాడులు

ధూల్‌పేట్ ఎక్సైజ్ పోలీసులు పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి 6.7 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్ట్ చేశారు. జిన్సిచౌరాహిలో నర్సింగ్‌ను అరెస్ట్ చేసి 4.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రహీంపురాలో ఓ ఇంటిపై దాడి చేసి 2.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని హిమత్‌సింగ్‌ను అరెస్ట్ చేసినట్లు ధూల్‌పేట్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జె .మధుబాబు తెలిపారు. – అబిడ్స్

PUBLIC NOTICE

Dated 29-06-2024

The general public is hereby informed not to enter into any dealing / transactions with **Anita Reddy** or any person/s claiming through them in respect of Residential house property bearing its Municipal Door **No. 2-3-19/8, 2-3-19/8/1, 2-3-19/8/2 T4,** situated at **Golnaka, Amberpet,** Hyderabad, as my client viz., **Mohammed Sadeq,** S/o. Mohd. Siddiq, Aged about 68 years, Occ: Business, R/o. 18-7-393, Amannagar, Talab Katta, Hyderabad states that there is a Civil disputes pending and my client states that he through some reliable sources came to know that some third parties are negotiating with Anita Reddy incase. If any person/s who are dealing with Anita Reddy or any person/s claiming through them pertaining to the said property mentioned above he will be doing the same at his risk and costs.

Sd/- SAHEBZADA MOHAMMED ABDUL KAREEM KHAN,
Associates, Advocates
Chambers at # 23-1-626,
Bl Bl Bazaar X Roads,
Charminar East, Kotle Alijah Road,
Hyderabad-500 002, T.S., India.

PUBLIC NOTICE

General Public are hereby informed that my client Kum. 'ALAPARTHI JANAKI VENKATA SAI VASANTHA RISHITA VALLI' D/o Sri. ALAPARTHI JITENDRANATH, residing at B 905, Jalvayu Towers, Lower Tank Bund Road, Elchiguda, Secunderabad, Hyderabad-500080, Telangana State, have changed her name to 'RISHITA ALAPARTHI' vide Affidavit dated 27-06-2024 sworn before Notary Public Sri. Ch.V. Sekhar Babu, Advocate & Notary, Flat 401, Pravallika Towers, Opp. Bhaskar Model School, Nizampet Road, Kukatpally, Medchal District, Cell: 9391168143. Hence her name known hereinafter as 'RISHITA ALAPARTHI'. If any person or persons having any interest, right, objection and any claim if any over the act of my client, they may contact the undersigned addressee with relevant proof in written within Seven (7) days from the date of publication of this notice, failing which my client shall proceed in accordance with above mentioned manner. Any claim, objection or objections received thereafter will be treated as null and void and our client shall not be responsible thereof.

R V Prrasad, Advocate
Cyber E Park, Flat No.101, Block-A,
Street 12, Sector-2A, Puppalaguda,
Manikonda, Hyderabad-500089, T.S.,
Phone: 8501989145

PUBLIC NOTICE

General Public are hereby informed that my client Sri. Alaparthi Jitendranath's daughter Kum. 'ALAPARTHI DURGA VENKATA SAI LEELA ASHRITHA VALLI' D/o Sri. ALAPARTHI JITENDRANATH, residing at B 905, Jalvayu Towers, Lower Tank Bund Road, Elchiguda, Secunderabad, Hyderabad-500080, Telangana State, have changed her name to 'ASHRITHA ALAPARTHI' vide Affidavit dated 27-06-2024 sworn before Notary Public Sri. Ch.V. Sekhar Babu, Advocate & Notary, Flat 401, Pravallika Towers, Opp. Bhaskar Model School, Nizampet Road, Kukatpally, Medchal District, Cell: 9391168143. Hence her name known hereinafter as 'ASHRITHA ALAPARTHI'. If any person or persons having any interest, right, objection and any claim if any over the act of my client, they may contact the undersigned addressee with relevant proof in written within Seven (7) days from the date of publication of this notice, failing which my client shall proceed in accordance with above mentioned manner. Any claim, objection or objections received thereafter will be treated as null and void and our client shall not be responsible thereof.

R V Prrasad, Advocate
Cyber E Park, Flat No.101, Block-A,
Street 12, Sector-2A, Puppalaguda,
Manikonda, Hyderabad-500089, T.S.,
Phone: 8501989145

BEFORE THE HON'BLE SUB REGITRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS) AT : MAHABUBNAGAR
ARBITRATION CLAIM PETITION NO. 35 of 2024
Between:
KAPIL CHIT (HYDERABAD)PVT, LTD, Kalwakurthy Branch, Represented by its Legal Officer Sri.M.Srinaiah. ... DISPUTANT
AND
Rahamath Khan & Others
... OPPONENTS No: 1 to 6
NOTICE
1. Rahmath Khan, S/o Multani Khan, Age: 43Years, Occ: Business, R/o: H.No: 18-13-8/N/115/1, Noorinagar, Chandrayangutta, Bandla guda, Keshagiri, Hyderabad. Cell No. 9550316606.
2. M. Raju, S/o M. Vittal, Age: 42 years, Occ: Sarika Enterprises at Chengicherla, R/o: H.No: 533/1/65, Srikanaka Durga office, Phase-2, Opposite Bharath gas plant, Changicherla, Ranga Reddy Dist.
3. Jannu Pavan, S/o: Jannu Kumar, Age: 26 Years, Occ: Hyderabad Metropoliten Water supply services, R/o: H.No: 1-4-16/GF, Bolakpoor, Ranga Nagar, Hyderabad.
4. M.Vedasri,W/o M.Raju, Age: 35Years, Occ: Sarika Enterprises at Chengicherla, R/o: H.No: 533/1/65, Srikanaka Durga office, Phase-2, Opposite Bharath gas plant, Changicherla, Ranga Reddy Dist.
5. Sameena Begum, W/o: Rahmath Khan, Age: 43, Occp: House wife, R/o: H.No: 18-13-8/N/115/1, Noorinagar, Chandrayangutta, Bandlaguda, Keshagiri, Hyderabad. Cell No. 9550316606.
6. Niranjan Bee, W/o: Mohammed Khasim, Age: 37 Years, Occ: House wife, R/o: H.No: 20-13, Kondanda Ram Nagar, Reddy brother colony, Dilsuknagar, Hyderabad.
.... OPPONENTS No: 1 to 6
Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the T.S. Chit Fund Rules 2008. The said case stands posted on 20-07-2024 for your appearance . You are hereby directed to appear before the above Registrar on said date at 11-00 a. m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.
// BY ORDER OF THE SUB- REGISTRAR OF CHITS //
Date: 25-06-2024
Counsel for Disputant
Sd/- **MOHAMMED.AVEZ**
Advocate
H.No: 1-6-61/F, Palsab Gutta,
MAHABUBNAGAR **(Cell: 9848234978)**